17 వసంతాలు
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 20 మే 2024 | పేజీలు 8

# ఘనంగా ముగిసిన శ్రీపద్మావతి పరిణయోత్సవాలు



వివరాలు 05

# రంగంలోకి దిగిన సిట్ అధికారులు

- యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో రికార్డులను పరిశీలించిన సిట్ అధికారులు
- పద్మావతి విశ్వవిద్యాలయంలో పరిశీలనలు
- కూచివారి పల్లి, రామిరెడ్డిపల్లిని సందర్శించిన సిట్ అధికారులు
- గ్రామస్తులను విచారించిన సిట్ డీఎస్పీ రవిమనోహర్ ఆచారి
- అందరికీ న్యాయం జరుగుతుందంటున్న సిట్ బృందం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఈనెల 13వ తేదీన జరిగిన ఎన్నికల పోలింగ్ అనంతరం జరిగిన పలు హింసాత్మక ఘటనలపై సిట్ అధికారులు రంగంలోకిదిగి కి విచారణ చేపట్టారు. ఎన్నికల సంఘటనలు, ఈనెల 14వ తేదీ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం స్ట్రాంగ్ రూమ్ పరిశీలించి తిరిగి వస్తున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నానిపై దాడి ఘటనలపై ఎన్నికల కమిషన్

మిగతా 2లో

పోలింగ్ రోజు పలు గ్రామాల్లో జరిగిన హింసాత్మక



గ్రామస్థులతో మాట్లాడుతున్న సిట్ డీఎస్పీ రవి మనోహర్ ఆచారి

# 487లో... హెచ్‌డీసీ భూములు కబ్జా!



- రూ.కోట్లు విలువ చేయనున్న హెచ్‌డిసి ఐదు ఎకరాల భూమి
- ప్లాట్ రూపంలో తిరుచానూరు సర్పంచ్ అనుచరుడు ముళ్ళపూడి సూరి ఇద్దరు కలిసి అమ్మకాలు
- ఒక అంకణం ధర రూ.60 వేల నుంచి 70 వేలుకు
- నీ కొంచెం ...నా కొంచెం... పంచుకుందాం ...రా
- తలా పిడికెడు హెచ్ డి సి భూములు
- దాదాపు 5 ఎకరాల భూములపై సర్పంచ్ అనుచరుల డేగ కన్ను
- ప్లాట్ లలో చిన్నపాటి రేకుల షెడ్ వేసుకుంటే వెంటనే కరెంట్ మీటరు, పంచాయతీ నుండి అన్ని రకాల సకల సౌకర్యాలు
- ఇది నిత్యం తిరుచానూరు పంచాయతీలో పరిధిలో జరుగుతున్న తంతు
- పట్టించుకునే రెవిన్యూ , ఉన్నత అధికారులే కరువు
- సంబంధిత ఉన్నత రెవెన్యూ అధికారులు స్పందించి వెంటనే భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవడంతో పాటు ఆ భూములను స్వాధీనం చేసుకోవాలని స్థానిక , బాధిత, పంచాయతీ ప్రజల విజ్ఞప్తి
- ఆ దిశగా రెవెన్యూ ఉన్నత అధికారులు స్పందిస్తారని ఆశిద్దాం




**అమరావతి మేజర్‌న్యూస్:** తిరుచానూరు సర్పంచ్ అవినీతి ఆగడాలకు హద్దు పద్దు లేకుండా పోతుంది. మేజర్ పంచాయతీ అయినా తిరుచానూరులో ఆయన ఆడింద ఆట పాడిందే పాట. ఆయనకు అనుచరులు వత్తాసు పలుకు పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములు కాలువ పరంబోకు చివరికి హెచ్టిసి భూములను సైతం సర్పంచ్ అతని అనుచరులు ముళ్ళపూడి సూరి తదితరులు డేగ కన్ను వేశారు. దీంతో సర్పంచ్ తో పాటు అతని

మిగతా 7లో

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీతాతయ్యగుంట గంగమ్మ గంగజాతరలో భాగంగా ఐదవ రోజు ఆదివారం భక్తులతో గంగమ్మ ఆలయం కిటకిటలాడింది. కరుణించి కాపాడు... గంగమ్మ తల్లీ... అంటూ భక్తులు అమ్మవారిని దర్శించి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర ఉత్సవాల్లో భాగంగా కైకాల కులస్థులు మాతంగి వేషం ధరించి నగరంలో భక్తుల ఇంట పూజలు అందుకున్నారు. నుంచి రాత్రి వరకు భక్తులు గంగబొట్లు పెట్టుకొని, వేపాక నడుముకు కట్టుకొని ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. కొందరు భక్తులు కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకొని పొంగళ్లు నైవేధ్యాలు సమర్పించి అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు వేలాది మంది అమ్మవారికి వేయి కళ్ల దుత్తల

మిగతా 2లో

# భక్తజనంతో కిక్కిరిసిన గంగమ్మ ఆలయం

- వేషధారణలతో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- ఇంటింట పూజలందుకున్న మాతంగి వేషాలు

మాతంగి అమ్మవారిని భక్తులు పూర్వకంగా అహ్వానించి పూజలు చేసి హారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక భక్తుల సైతం మాతంగి వేషాలు ధరించి తిరుపతి నగర వీధుల్లో డప్పుల దరువుల మధ్య చిందులు వేస్తూ విహరిస్తూ అమ్మవారి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. జాతర మొక్కుబడిలో భాగంగా వందలాది మంది భక్తులు వివిధ జానపద వేషధారణలు, స్త్రీ వేషాలు ధరించి నగరంలో సందడితో కోలాహలం చేస్తూ అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారి పాదాల చెంత ప్రణవరిల్లి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం



# టిప్పర్‌లో వజ్ర, వైడూర్యాలు తరలిస్తారా.!

- బుద్ధిహీనులు మాజీ మంత్రులు దేవినేని ఉమ, నారా లోకేష్
- 2019 ఎన్నికల ఫలితాల కంటే మరికొన్ని సీట్లు పెరిగే అవకాశం
- సీఎం జగనే మా నాయకుడు
- మేము ఎక్కడికి పారిపోలేదు
- చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పురందేశ్వరిలది తెలంగాణ రాష్ట్రం
- తెలంగాణ నుంచి ఏపీలో రాజకీయాలు చేయాలనుకుంటే మీకు తగిన బుద్ధి చెప్తాం
- 2014 కూటమి ఎన్నికల ఫలితాలు అనుకొని చంద్రబాబు సంబర పడుతున్నాడూ..
- జూన్ 4 ఫలితాలు కూటమికి దిమ్మ తిరగనున్నాయి..
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సంచలన వ్యాఖ్యలు

**తిరుపతి రెవెన్యూ మేజర్‌న్యూస్ :** వ్యాపార లావాదేవీల్లో భాగంగా తనకు రాజకీయంతో పాటు వ్యాపార లావాదేవీలు ఉన్నాయన్న విషయం అందరికీ విధితమే. అందులో భాగంగా పాత, కొత్త ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. పాత వాహనాల స్థానంలో కొత్త వాహనాల మార్పు, మిషనరీస్‌లా మార్పులు జరుగుతున్నాయి. అంతే తప్ప మరొకటి లేదు.

మిగతా 2లో



## వైభవంగా ద్రౌపతి కళ్యాణోత్సవం

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండలం కత్తిర పల్లి పంచాయతీలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో మహాభారత ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి, మధ్యాహ్నం ఆలయం వద్ద భాగవతా దారిని సుమతి ఆధ్వర్యంలో హరికథ నిర్వహించారు. రాత్రి ఆలయం వద్ద ద్రౌపతి అమ్మవారికి. వైభవంగా వేద పండితులు మంత్రోచ్ఛారణ నడు మ అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. కళ్యాణ్ ఉత్సవంలో పాల్గొన్న దంపతులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉభయ దాతలుగా రిటైర్డ్ ఉపాధ్యాయులు నరసింహులు దంపతులు నాగభూషణం, ఆరుముగం ఆచారి ధర్మవాని దంపతులు, ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఉభయ దాతలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాణిపాకం వరసిద్ధునికి రూ.5 లక్షల విరాళం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా లో వెలిసియుండు శ్రీ స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం,కాణిపాకం నిత్య అన్నదానమునకు తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండలం పిచ్చాటూరు కు చెందిన శ్రీ మంజు ట్రేడర్స్,చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్,పి.మునిశేఖర్ నాయుడు మరియు కుటుంబ సభ్యులు ఆదివారం నాడు ఐదు లక్షలు రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది.ఈ విరాళంను డి.డి రూపంలో దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి,దేవస్థానం సిబ్బంది ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది.దాత కుటుంబ సభ్యులకు దర్శనం ఏర్పాటు చేసి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది.

## గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు సద్వినియోగం చేసుకోండి



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం ఉన్న గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్‌లో, ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయారికారి శంకర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. నిర్వహించిన జరుగుతుందని విద్యార్థిని విద్యార్థులకు ,పుస్తకాలు చదవడం, గ్రామరు, పద్యాలు, పాటలు, క్యారం బోర్డు, చెస్, పాటలు, మొదలగునవి నేర్పబడునని ఈ క్యాంపు సద్విని చేసుకోగలరు.

## మానవత్వం మూర్తీభవించిన మహనీయుడు పుచ్చలపల్లి



**నాయుడుపేట మేజర్ న్యూస్:** నాయుడుపేట సిఐటియు కార్యాలయం వద్ద పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ముని రాజా సిపిఎం కార్యదర్శి శివకవి ముకుందా మాట్లాడుతూ మానవత్వం మూర్తీభవించిన మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య అని, పుచ్చలపల్లి సుందరయ్య పేద ప్రజల కోసమే పుట్టాడని చిన్నతనం నుండే కుల మత విధానాలకు వ్యతిరేకంగా పోరాడే వారిని తెలిపారు. వారి పొలం పనులకు వచ్చిన దళిత కూలీల దోసిల్లలో భోజనం చేశారని, స్వతంత్ర భారత ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని దక్షిణ భారతదేశం నుండి కేరళ అనేక రాష్ట్రాలలో పేద ప్రజల సమస్యలపై అనేక రకాలుగా పోరాటాలు చేశారని పేర్కొన్నారు. పార్లమెంటుకి సైకిల్లో పోయిన ఏకైక వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని, పేద ప్రజలు తన బిడ్డలు అనుకుని తమకు బిడ్డలు పుడితే స్వార్థం పెరుగుతుందని పెళ్ళికి ముందు భార్యకు కుటుంబ నియంత్రణ చేయించి పెళ్లి చేసుకున్నారని ఆయనను కొనియాడారు. కార్మికులు కర్షకులు చిన్నచిన్న ఉద్యోగులకు అండగా ఉండి ఎన్నెన్నో పోరాటాల నిర్వహించిన పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఎస్ మహేష్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పద్మమ్మ, గిరిజన సంఘం నాయకులు మణెమ్మ, డివైఎఫ్ఐ నాయకులు ప్రతాప్, ముకుంద, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు వెలుమలై తదితర సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాలలో తాగునీటి పై దృష్టి - బివిఎం శివశంకర్



**పలమనేరు, మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి.వి.ఎం శివశంకర్ పర్యటిస్తున్నారు. ప్రజల వద్దకు వెళ్లి మమేకమై వారి సమస్యలు అడిగిపరిష్కరించడానికి కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలోఇప్పటికే పలు గ్రామాలలోఆయన పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని వారి కుటుంబంలో ఒక మనిషి లాగా ఉంటున్నారు. ప్రధానంగా ఆయన దృష్టిరోడ్లు త్రాగునీటి సమస్యపైఉందన్నారు.త్వరలోనే ప్రజల సమస్యలు తీరుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రంగంలోకి దిగిన సిట్ అధికారులు

(మొదటి పేజీ తరువాయి...)





సీరియస్ కావడంతో తిరుపతి అర్బన్ ఎస్పీని బదిలీ చేసింది. పలువురు పోలీస్ అధికారులను సస్పెండ్ చేసింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సీఎస్ జవహర్ రెడ్డి, డిజిపి సంయుక్తంగా సిట్ బృందాన్ని ఏర్పాటు చేశారు. సిట్ డిఎస్పి రవి మనోహర్ ఆచారి, సి.ఐ ప్రభాకర్ బృందం శనివారం రాత్రి తిరుపతి చేరుకుంది. ఆదివారం ఉదయం నుంచి బరిలోకి దిగింది. ముందుగా తిరుపతి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ లో నమోదు చేసిన పులివర్తి నాని పై దాడి కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ రికార్డును పరిశీలించారు. యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సిఐ ఇతర అధికారులను ఈ కేసుకు సంబంధించి ప్రశ్నించారు. దాదాపు రెండు గంటల పాటు పోలీస్ స్టేషన్లో అధికారులతో , సిట్ బృందం సమాలోచనలు చేశారు. కేసు గురించి పూర్తిస్థాయిలో విచారణ జరిపారు.

**పద్మావతి విశ్వవిద్యాలయాన్ని పరిశీలించిన సిట్ బృందం**

ఈనెల 14వ తేదీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పై జరిగిన దాడి జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. సిట్ అధికారులు అక్కడి సెక్యూరిటీ సిబ్బందిని ఇతర అధికారులను ప్రశ్నించారు. అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు.

**రామిరెడ్డిపల్లికి చేరుకున్న సిట్ బృందం**

ఎన్నికల పోలింగ్ రోజు రాత్రి వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు హింసాత్మక ఘటనలు జరిగిన చంద్రగిరి మండలం రామిరెడ్డిపల్లికి సిట్ డిఎస్పి రవి మనోహర్ ఆచారి, సీఐ ప్రభాకర్ లతో స్థానిక పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకున్నారు. రామిరెడ్డిపల్లిలో జరిగిన వివిధ ఘటనలపై స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూచివారి పల్లి కి గ్రామానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. దగ్ధమైన సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి ఇల్లును, వైసీపీ నాయకుల కారును సిట్ అధికారులు పరిశీలించారు. పలు అంశాలపై కూచి వారి పల్లి రామిరెడ్డిపల్లి గ్రామస్తులను ప్రశ్నించారు. అక్కడినే ఉన్న పోలీస్ అధికారులను ఈ కేసు కు సంబంధించి ఒక అంశాలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి వైసిపి నాయకులపై నమోదు అయిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు సెక్యూరిటీ గన్మెన్లను విచారించారు.

**మరికొంత పందిపై కేసులు**

పద్మావతి విశ్వవిద్యాలయంలో జరిగిన పులివర్తి నాని దాడీ ఘటనలు ఇప్పటికే 13 మందిపై కేసును నమోదు చేసి అరెస్టు చేశారు. అలాగే మరి కొంతమందిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సిట్ బృందం విచారణ తర్వాత మరి కొంతమందిని కేసులోకి తీసుకునే అవకాశం ఉందని పోలీసు వర్గాలు తెలుపుతున్నాయి. ఈ సంఖ్య 13 నుంచి 50 వరకు పెరిగే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేసే అవకాశం ఉంది. నివేదిక డిజిపి కి అందిన వెంటనే ఎంతమంది పై కేసు నమోదు చేస్తారన్న విషయం అక్కడి నుంచి ఆదేశాలు అందుతాయి. అందిన వెంటనే వేట మొదలవుతుంది. ఇప్పటికే కొంతమంది పై అనుమానాలు ఉండడంతో వారిని పోలీసులు ఇబ్బందులు పెడుతున్నారు.

## భక్తజనంతో కిక్కిరిసిన గంగమ్మ ఆలయం

(మొదటి పేజీ తరువాయి...)

ప్రదక్షిణతో అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులతో గంగమ్మ ఆలయం కిక్కిరిసింది, జాతరలో భాగంగా ఆలయంలోని అమ్మవారి మూలవిరాట్టుకు విశేష పూజలు చేసి మాతంగి అలంకరణలో కొలువు తీర్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని జాతర మొక్కులు తీర్చుకున్నారు.

**జాతరలో నేడు సున్నపు కుండల వేషాలు, నప్పరాలు**

శ్రీతాతయ్యగుంట గంగమ్మ జాతరలో భాగంగా అరవ రోజు సోమవారం ఇద్దరు కైకాల కులస్థులు సున్నపు కుండల దేషాలు ధరిస్తారు. ఈ ఇద్దరు పెద్దగంగమ్మ, చిన్నగంగమ్మలకు ప్రతీకలుగా ఈ వేషాలు ధరించి భక్తుల ఇంట పూజలు అందుకుంటారు. సున్నం పూసి, కుంకుమ బొట్లు పెట్టిన కుండకు క్రింద చిన్న రంధ్రం' ఏర్పరచి కుండ అంచున మూరెడు పొడవు వెదురు పుల్లల్ని కడుతారు. పసుపు చీర రవికె దాల్చి కొమ్ములు, పెద్ద కమ్మలు పెట్టుకొని ఒడిబాలుతో మంగళవాయిద్యాల, పంబలు వాయిద్యాలతో పాటలు పాడుతూ విహరిస్తూ ఇంటింటికి వెళ్లి పూజలు అందుకోవడం ఆనవాయితీ. అలాగే మొక్కుబడిలో భాగంగా భక్తులు సప్పరాలు ధరించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకోనున్నారు.

## టిప్పర్‌లో వజ్ర, వైడూర్యాలు తరలిస్తారా.!

(మొదటి పేజీ తరువాయి...)

ఎక్కడైనా టిప్పర్ల ద్వారా వజ్ర వైడూర్యాలు తరలిస్తారా అని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాజీ మంత్రులునారా లోకేష్ దేవినేని ఉమాలపై మంత్రి మండిపడి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రెస్ మీట్ ట్విట్టర్ల ద్వారా మాజీ మంత్రులు నారా లోకేష్ బాబు దేవినేని ఉమాలు ట్వీట్ , ప్రెస్ మీట్ ద్వారా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పలు ఆరోపణలు చేశారు. దీనికి సమాధానంగా వారిద్దరి వ్యాఖ్యలను ఖండిస్తూ మంత్రి తన నివాసంలో ఆదివారం సాయంత్రం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ టిప్పర్ల ద్వారా విదేశాలకు డబ్బులు వజ్రవైడూర్యాలు పంపుతున్నారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎక్కడైనా టిప్పర్ల ద్వారా వజ్రవైఢూర్యాలు పంపుతారా...? అసలు మాజీ మంత్రులైన నారా లోకేష్ బాబు దేవినేని ఉమాలకు అసలు బుద్ధి లేదని మంత్రి పెద్దిరెడ్డి విమర్శించారు. దీని వెనుక టీడీపి కుట్ర పూరిత ఆరోపణలు చేస్తుందని బాధపడ్డారు. లోకేశ్ ట్విట్టర్ లో మాపై తప్పుడు పోస్టులు పెడుతున్నాడని నారాలోకేష్ లాంటి మూరు?లు బుద్ధి తక్కువ మాటలు మాట్లాడుతూ పప్పు లోకేష్ గా పేరు సంపాదించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. దేవినేని ఉమా ఐదేళ్లు ఇరిగేషన్ మంత్రిగా పనిచేసి కనీసం సీటు తెచ్చుకోలేక పోయాడని ఆరోపించారు. 2013 నుంచి ఆఫ్రికాలో తాను వ్యాపారం చేస్తున్నామని ఇక్కడ నుంచి వాహనాలు, మెషినరీ అక్కడకు పంపిస్తున్నామన్నారు. మొదటి విడత 20 బండ్లు బాంబే పోర్ట్ నుంచి షిప్ లో పంపిస్తున్నామని,ఫెరో మగనీస్, సిలికాన్ మైనింగ్ ప్రాజెక్ట్ లు ఉన్నాయన్నారు. అంతేకాకుండా స్వర్ణ మెటల్స్ కు 100 వెహికల్స్ అవసరం ఉంది అని , ఇక్కడ నుంచి వాహనాలు పంపుతున్నామని చెప్పారు. మేము వ్యాపారాలు చేసుకుంటూ రాజీయాల్లో ఉంటున్నామని, మేము విదేశాలకు పారిపోతున్నాము అంటూ తప్పుడు ప్రచారం చేయడం ఏమిటని ప్రశ్నించారు. అంతేకాకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విదేశాలకు పారిపోతున్నారని తప్పుడు ప్రచారం చేయడం దారుణం అన్నారు. ఇలాంటి తప్పుడు వార్తలను పచ్చ పత్రికలు రాస్తూ తప్పుడు ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. నేను విద్యార్ది దశ నుంచి స్టూడెంట్ యునియన్ నాయకుడిగా చంద్రబాబు కి పోటీగా నిలబడి ఉన్నాననీ అన్నారు. 4వ తేది ఎన్నికలు ఫలితాలు తర్వాత మీరు ఎక్కడ ముఖాలు పెట్టుకుంటారో చూస్తానన్నారు. మేము చేసిన సంక్షేమ పథకాలు వల్లే పోలింగ్ శాతం పెరిగింద నీ తెలియజేశారు.దేవినేని ఉమా ఇరిగేషన్ శాఖ మంత్రి గా రూ .వేల కోట్లు దోచుకున్నది నువ్వు అని తెలియజేశారు.పోలింగ్ శాతం పెరగటానికి మహిళలే కారణం, ఐ పాక్ టీమ్ ఇదే చెప్పింద నీ చెప్పకు వచ్చారు.ఏడు నుంచి 8 శాతం పెరిగింద నీఅందరి కృషివల్లే మేము ఎక్కువ సీట్లు ఘన విజయం సాధించబోతున్నామని స్పష్టం చేశారు. ఏపీలో చంద్రబాబు నాయుడు ఒత్తిడి వల్లే ఘర్షణలుకు కారణమన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ గతం కంటే ఎక్కువ సీట్లు సాధిస్తామని, మొదటి నుంచి అదే మాట చెప్తున్నామని అన్నారు. రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. 2024 సార్వత్రిక ఎన్నికలు వైసీపీకి అనుకూలంగా ఉన్నాయని తెలియజేశారు. తిరిగి జగనే మా నాయకుడు సీఎం కాబోతున్నారని స్పష్టం చేశారు. స్థానికులైన నేను ఎక్కడికి వెళ్లే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.

## కూలిన కల్వర్టు గోడ



**పలమనేర, మేజర్ న్యూస్:** ఇటీవల కూర్చున్న వర్షాలకు ఆర్టీసీ డిపో వెనుక భాగంలో కొద్దిరోజుల క్రితం కట్టిన కాలువ వర్షాలకు కూలిపోయినది.గాంధీనగర్ నుండి గంటవూర్ కు పోవు రహదారి కుంగిపోవడంతో ప్రమాదాలు జరగక మునుపే మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. ఇటీవల గంగమ్మ జాతర నిమర్జనానికి అక్కడికి ప్రజలు భారీ ఎత్తున చేరుకుంటారు.సంబంధిత మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయం పై కమిషనర్ వివరణ కోరగా అక్కడ భారీకేట్లు ఏర్పాటు చేస్తామన్నారు.

## నానిని పరామర్శించిన టీడీపీ నేతలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఇటీవల వైసిపి నాయకులు దాడిలో గాయాలు పాలై చికిత్స పొంది కోరుకుంటున్న చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని టిడిపి నాయకులు పరామర్శించారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య ఆదివారం పులివర్తి నానిని ఆయన నివాసంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు మోహన్ రెడ్డి ఓటమి భయంతోనే వైసీపీ నాయకులతో పులివర్తి నాని పై దాడులు చేయించారని విమర్శించారు. జరిగిన ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిగా చంద్రబాబును చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. త్వరగా కోలుకొని ప్రజా జీవితంలోకి రావాలని శ్రీవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల కేశవులు తెలుగుదేశం కార్యకర్తలు ఉన్నారు.

## వేషాలమ్మ ఆలయానికి ఆర్ ఓప్లాంట్ విరాళం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీవేశాలమ్మ ఆలయానికి సాయి సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి రాళ్లపల్లి సుధారాణి, డాక్టర్ సుకుమార్ దంపతులు భక్తుల సౌకర్యార్థం ఆర్వో ప్లాంట్ ను విరాళంగా అందించారు. డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గంగ జాతర సందర్భంగా అమ్మవారికి తన వ్యక్తిగత అర్జనలో నుండి కొంత భాగం సేవా కార్యక్రమాలకు వినియోగించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఆదివారం జాతర సందర్భంగా వేషాలమ్మ ఆలయానికి ఆర్వో ప్లాంట్ ను వితరణగా అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా రాళ్లపల్లి సుధారాణి దంపతులకు ఆలయ అర్చకులు అమ్మవారి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లను చేసి వేదాసీర్వశనంతో అమ్మ వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బద్దెల సుకుమార్, కుమారుడు అభి, ఆలయ పూజారి శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## గంగమ్మ గుడి వద్ద అన్నదానం

**పలమనేరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని వేణుగోపాల స్వామి గుడి వద్ద పూజలు నిర్వహించిన అనంతరం మేళ తాళాలతో బ్యాండ్ వాయిద్యాలతో పిల్లంగోయిలతో ర్యాలీగా పలమనేరు బలిజ అభ్యుదయ సేవా సంఘం సభ్యులందరూ కలసి సాంప్రదాయ దుస్తులు ధరించి ర్యాలీగా పురవీధుల గుండా మారెమ్మ తల్లికి పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ తిరుపతి గంగమ్మ తల్లికి అభిషేకాలు ప్రత్యేక పూజలునిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రజలకు అన్నదానం పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో గంగయ్యనాయుడు, డిసిసి సుధాకర్, పి జె సి బాబు, ఆకుల గజేంద్ర ప్రసాద్,ఏకే మూర్తి, కిరణ్, రూపేష్, సోమశేఖర్ నాయుడు, దైవప్రసాద్, సాగర్, శంకర్, శివకుమార్, వేణు, సుదర్శన్ బాలాజీ, ఆర్టీసీ సుబ్రహ్మణ్యం, పుష్పాల వెంకటేశ్వర్లు, లక్ష్మీపతి, అరుణ్, కోటి, అమ్ములు, చెంచు రెడ్డి, చంద్రన్న,ఆకుల కిషోర్,శ్రీధర్,రమేష్,నరేష్, నరసింహులు, సుబ్బ నాగయ్య,ముని రాజా, గణేష్,హేమంత్, పగడాల ప్రవీణ్,పూల చైతన్య, మంజునాథ్, రఘునాథ్, శంకర్, జగ్గా, డాక్టర్ జనార్దన్, హరీష్, ప్రసన్న, మహేష్ పాల్గొన్నారు.

## వినికిడి యంత్రాలు పంపిణీ



**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు నియోజకవర్గం లో వినికిడి సమస్య కలిగిన పిల్లలకు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళామందిరంలో వినికిడి యంత్రాలను ఉచితంగా అందించారు. బెంగళూరుకు చెందిన జాయినింగ్ ద డాట్స్ ఫౌండేషన్ వారు 6 లక్షల రూపాయల విలువైన యంత్రాలను మొదటి విడతగా18 మందికి అందించారు. భవిష్యత్తులో వినికిడి సమస్య ఉన్న పిల్లలందరికీఅందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలోజె.టి.డి నిర్వాహకులు ధనంజయ, విజయ్, తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి.తులసి నాదం నాయుడు, పుష్ప, డాక్టర్ మాధవి రాజారెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు వేణుగోపాల్ రెడ్డి, బాల సుందరం, సాయి లీల, ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర్ రెడ్డి,భవితా సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో చంద్రబాబు లక్ష ఓట్ల మెజార్టీతో గెలవడం తథ్యం

- జగన్ రెడ్డి ఖేల్ ఖతం.. దుకాన్ బంద్
- జగన్ కు తొత్తులుగా పనిచేసి అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదు
- చేసిన తప్పులు మాయం చేసేందుకు కుట్ర చేస్తున్న అధికారులు
- ప్రభుత్వ ఆఫీసుల్లో పత్రాలను ధ్వంసం చేయకుండా చూడాలి
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ భాషా



**కుప్పం, మేజర్ న్యూస్:** ఆంధ్ర రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని కుప్పంలో లక్ష ఓట్ల మెజారిటీతో చంద్రబాబు నాయుడు గెలుస్తారని జగన్ రెడ్డి గద్దె దిగటం ఖాయం...అని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు.శనివారం నాడు కుప్పం నందు మైనార్టీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..జగన్ రెడ్డి ఐదేళ్ల పాలన అంతా తప్పుల తడకే... చంద్రబాబు అధికారంలోకి వస్తే జగన్ రెడ్డి లొసుగులు అన్ని బయటకు వస్తాయని.. అధికారులు తప్పులు బయట పడతాయని కొంత మంది అధికారులు భయపడుతున్నారని.. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు యత్నిస్తున్నారనీ..పత్రాలను మాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. పోలీసు స్టేషన్లలో ఎఫ్ఐఆర్ లు తగలబెడుతున్నారన్నారు.కేస్ ఫైల్స్ ను నాశనం చేస్తున్నారు. ఏ ఫైల్ కూడా డిస్ట్రాయ్ చేయకూడదని డీజీపీ అన్ని స్టేషన్లకు ఆర్డర్ పాస్ ఆన్ చేయాలనీ..తెలిసి తప్పు చేసిన అధికారులు శిక్షణ అనుభవించి తీరాల్సిందే... అన్నారు. అధికార పార్టీ మోచేతి నీళ్లు తాగిన అధికారులు, అధికార పార్టీతో లాలూచి పడిన అధికారులకు శిక్ష పడాల్సిందే అని తెలిపారు.శాంతి భద్రతలు కాపాడటంలోప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యింది.జగన్ కు అర్థం అయ్యింది తాను ఓడిపోతున్నానని..జగన్ రెడ్డి ఐప్యాక్ లు అన్నీ మూసేసుకుంటున్నారు అన్నారు.జగన్ రెడ్డి మకాం ఖేల్ ఖతం దుకాన్ బంద్ అవుతుందన్నారు. ఇటువంటి జగన్ రెడ్డి మాటలు విని ఇంకా అధికారులు తప్పులు చేస్తే మూల్యం చెల్లించుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు.కావున తప్పులకు అధికారులు దూరంగా ఉండాలన్నారు.మాచర్ల, చంద్రగిరి, తాడిపత్రి, నరసారావుపేటల్లో కొంత మంది అధికారులు వైసీపీకి కొమ్ముకాస్తూ పనిచేశారు. విధ్వంసం జరుగుతున్నా పట్టించుకోలేదు. మైనార్టీలు జగన్ రెడ్డి అండ్ కో చేసిన అసత్యపు ప్రచారాలను నమ్మలేదని చంద్రబాబు నాయుడు చెప్పిన మాటకు కట్టుబడి ఉంటారని ఆయనపై నమ్మకం ఉన్నదని చాలామంది మైనార్టీలు సైకిల్ గుర్తుకే ఓటు వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాకీర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సర్దార్, ఆన్సర్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి గని, సుభాన్, ఫైరోస్ ప్రధాన కార్యదర్శి చాంద్, పట్టణ అధ్యక్షులు ఉమర్, మైనార్టీ అధ్యక్షులు షంషేర్, కంగుంది మైనార్టీ నాయకుడు మున్ ఆఫ్, చిన్న ఉమర్, ఇమ్రాన్ కాసిం జాలు హరూన్ జావీద్ తాహిర్ సద్దాం అల్తాఫ్ ఇస్మాయిల్ తబ్రేజ్ ఫజల్ తదితరులు మైనార్టీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైద్య రంగంలో న్యూరో సర్జరీ అభివృద్ధి

- ఆధునిక సాంకేతికతో పటిష్ట వైద్య సేవలు
- న్యూరో సర్జన్ డాక్టర్ బాల మురుగన్ వెల్లడి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** వైద్య రంగంలో న్యూరో సర్జరీ విభాగం అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానంతో అనూహ్యమైన వైద్య సేవలు అందిస్తూ అభివృద్ధి సాధించిందని అపోలో అస్పత్రి (చెన్నై) కి చెందిన ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ బాల మురుగన్ తెలిపారు. అపోలో ఆస్పత్రి అన్ని ఆధునిక వైద్య పరికరాలు, యంత్రాలు సమకూర్చుకుని అన్ని రకాల న్యూరో సర్జరీలను అలవోకగా నిర్వహించగలుగుతోందన్నారు. ఆదివారం తిరుపతి లోని అపోలో క్లినిక్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అపోలో అస్పత్రిలో న్యూరో సర్జరీలకు సంబంధించి అత్యంత ఆధునిక వైద్య పరికరాలు, వాటిని నిర్వహించేందుకు సుశిక్షితులైన టెక్నికల్ సిబ్బంది. అభివృద్ధి చెందిన చికిత్స ప్రక్రియలు అందుబాటులో ఉన్నాయన్నారు. మెదడు నరాలకు శస్త్ర చికిత్స చేస్తున్నపుడు రోగి జరుగుతున్న చికిత్స ప్రక్రియను చూడగలిగే అవేక్ క్రానియోటమీ, మినిమల్లీ ఇనా వ్యాసివ్ అండ్ ఎండోస్కపీ సర్జరీ, ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్, డీప్ బ్రెయిన్ స్థిములేషన్, న్యూరో నావిగేషన్ అండ్ స్టీరియోటక్సీ వీటితో అన్ని రకాల ఆధునిక చికిత్స ప్రక్రియలు అపోలో ఆస్పత్రులలో అందుబాటులో ఉన్నట్లు డాక్టర్ బాల మురుగన్ చెప్పారు. ట్యూమర్ ఫ్లోరోసెన్స్, ఫంక్షనల్ ఎంఆర్, ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర, 3డి ఎండోస్కోప్, ఎక్సోకోప్, ఎండో వ్యాస్కులర్ ఎంబొలైజేషన్ టెక్నాలజీ, గాయం లేని స్టీరియోటాస్టిక్ అబులేటివ్ రేడియో థెరపీ, జీన్ థెరపీ, స్టెమ్ సెల్ రీసెర్చ్ వంటి అధునిక సేవలు అపోలో లో అందుబాటులో ఉన్నట్లు ఆయన వివరించారు. క్యాన్సర్ రోగులకు, మెదడు నరాలలో బ్లాకేజిలు,ట్యూమర్లకు, వెన్నెముక లో కణితులకు అపోలో అసత్రిలో ఆధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని సర్జరీలు చేయించుకున్నవారి ఆ తర్వాత ఎక్కువ రోజులు అసత్రిలో ఉండాల్సిన అవసరం ఉండదన్నారు. క్యాన్సర్, న్యూరో సంబంధ వ్యాధులతో బాధ పడుతున్న వారు అపోలో సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక

**పుత్తూరు, మేజర్ న్యూస్:** పుత్తూరు రూరల్ ప్రాంతమైన పరమేశ్వర మంగళం లో 2005 2006 సంవత్సరంలో చదివినటువంటి విద్యార్థులు వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులతో కలిసి గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను దుస్సాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 18 సంవత్సరాలు గడిచిన ఇప్పటికే మమ్మల్ని గుర్తించి ఆహ్వానించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ప్రతి ఒక్కరు ఎక్కడ ఉన్నా ఏ వృత్తిలో ఉన్న మరెన్నో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులుగా మేమందరం సమానంగానే విద్యార్థులు ను చూస్తామని అందరికి ఒకేలాగనే చదువు చెప్తామని తెలిపారు మమ్మల్ని గుర్తించే విధంగానే ఇంట్లో మీ తల్లిదండ్రులను కూడా గౌరవించాలన తెలిపారు మిమ్మల్ని అందరిని చూడడం మీతో కలవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థి సాంబ 5 ఫ్యాన్లు చేస్తామని స్వచ్ఛందంగా తెలిపారు. పాఠశాలకి ఏ అవసరం వచ్చినా ముందుండి సహకరిస్తామని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జై దేవ్, హేమలత, రోజారాణి, సుప్రసన్న , హరిత, మహాలక్ష్మి, సుజాత విద్యార్థిని విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.



కలుసుకున్న పూర్వపు విద్యార్థులు

# శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

**వైభవంగా ధ్వజారోహణం**

**దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఈఓ నాగేశ్వరరావు**



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయం ఊరు గ్రామంలో వెలిసిన శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా నేడు అంకురార్పణ మరియు ధ్వజారోహణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దేవస్థానం ఈవో నాగేశ్వరావు పాల్గొన్నారు. ముందుగా శాస్త్రోక్కంగా దేవస్థానం అర్చకులు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలును ప్రారంభించారు. అనంతరం ధ్వజ స్తంభానికి వేదమంత్రాలతో అన్ని రకాల ద్రవ్యాలతో పాలు పెరుగు, గంధం, పసుపు కుంకుమలతో అభిషేకాలు నిర్వహించి ధ్వజారోహణం నిర్వహించారు. అనంతరం సర్వదేవతలకు ఆహ్వానంని పలికారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళ హస్తి దివ్య క్షేత్రంలో దేవస్థానానికి అనేక అనుబంధ దేవాలయాలు ఉన్నాయి. అందులో ఊరుందూరు గ్రామంలో అన్నపూర్ణాదేవి సమేత నీలకంటేశ్వర స్వామి ఆలయం ఉంది శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఉన్నారు. ఈ శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా నిన్న అంకురార్పణ కార్యక్రమాన్ని జరగాల్సి ఉంది. కానీ గ్రామంలో చిన్న ఇబ్బంది కారణంగా ఈరోజు అంకురార్పణ. ధ్వజారోహణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈరోజు నుంచి 28వ తేదీ వరకు అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలియజేశారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అర్చకులు, సిబ్బంది సమన్వయం చేసుకుంటూ విజయవంతంగా పూర్తి చేసే పనుల్లో ఉన్నారని తెలియజేశారు. ఈ బ్రహ్మోత్సవానికి శ్రీకాళ హస్తి నియోజకవర్గ ప్రజలు ఉరుందూరు గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొని బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయవలసిందిగా కోరారు. అదేవిధంగా శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఆశీస్సులు ఈ ప్రాంతంలో ఉండే వరి అందరికీ కూడా కలగాలి కోరుకుంటున్నాను శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలను తిలకించి, దేవదేవుని సేవించి శ్రీవారి కృపా కటాక్షములకు పాత్రులు కాగలరని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఏఈఓ సతీష్ మాలిక్, సబ్ టెంపుల్స్ ఇంచార్జ్ లక్ష్మయ్య, దుర్గాప్రసాద్, వేద పండితులు అర్ధగిరి, చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో ఆర్మీ జవాన్ మృతి

పెనుమూరు, మేజర్‌న్యూస్: రైలు ప్రమాదంలో ఓ ఆర్మీ జవాన్ మృతి చెందిన సంఘటన పెనుమూరు మండలం గుంటుపల్లి పంచాయతీ కన్నికపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కన్నికాపురం గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం రెడ్డి కుమారుడు కె.చంద్రశేఖర్‌రెడ్డి(42) ఆర్మీ సుబేదార్‌గా బెంగళూరులో విధులు నిర్వహిస్తున్నాడు. గత నెల 15న సెలవుపై ఇంటికి వచ్చిన చంద్రశేఖర్ రెడ్డి విధి నిర్వహణలో ప్రమోషన్‌పై ఢిల్లీకి తిరిగి మే 10న చిత్తూరు నుండి ఢిల్లీ వెళ్లే రైలులో విధి నిర్వహణ కోసం బయలుదేరాడు. అయితే ఉత్తరాఖండ్ రాంపూర్ రైల్వే స్టేషన్ సమీపంలో వద్ద చంద్రశేఖర్ రెడ్డి రైలు ప్రమాదంలో మరణించాడని రైల్వేపోలీస్ అధికారులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. చంద్రశేఖర్ రెడ్డికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని తెలిపారు. సోమవారం చిత్తూరులోని మురుకంబట్టిలోని అపోలో కాలనీలో సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.





## కొనలేం... తినలేం

### ఆకాశాన్నంటుతున్న చికెన్ ధరలు

వెదురుకుప్పం, మేజర్‌న్యూస్: ఎన్నికల సమయం ముగియడంతో నిత్యావసర వస్తువులతో పాటు చికెన్ ధరలు ఆకాశాన్ని అంటు తున్నాయని వినియోగదారులు లబోదిబోమంటున్నారు. ఎన్నికలకు ముందు ఉన్న ధరలతో పోలిస్తే ఎన్నికల తర్వాత చికెన్ ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో ఇక తినలేమని వినియోగదారులు వాపోతున్నారు. వెదురుకుప్పం మండలంలో మే 13కు ముందు చికెన్ ధరలు 200 నుండి 220 వరకు కేజీ ధరలు ఉండేవి. ఎన్నికల ప్రచార సమయంలో సైతం ధరలు తక్కువగా కనిపించినప్పటికీ పోలింగ్ సరళి ముగిసిన తర్వాత చికెన్ ధరలు కేజీ 250 నుండి 300 వరకు అమాంతంగా పెరగడంతో జనం అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు ముగియగానే పౌల్ట్రీ యజమానులు సిండికేట్ అయి ధరలను అమాంతంగా పెంచివేశారని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మే సీజన్లో ఎప్పుడు అధిక ధరలు పలకలేదని పలువురు అంటున్నారు. చికెన్ ధరలతో పాటు నిత్యవసర వస్తువుల ధరల సైతం అమాంతంగా పెరిగిపోయాయని పలువురు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు పెంచిన ధరలపై దృష్టి సారించి ధరలను నియంత్రించి సామాన్య మానవుడికి అందుబాటులో ఉండే విధంగా చూడాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



## వేషాలమ్మ దేవాలయానికి ఆర్ఓ ప్లాంట్ విరాళం



తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్: స్థానిక వేశాల గుడికి ఆర్వో ప్లాంటును భక్తుల తాగునీటి సౌకర్యార్థం సాయి సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రాళ్లపల్లి సుధారాణి దంపతులుఆదివారం ఆలయ పూజారి శ్రీనివాసులుకు అందజేశారు. అనంతరం దంపతులితులు ఆర్వో ప్లాంటును ప్రారంభించారు. డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గంగ జాతర సందర్భంగా అమ్మవారికి ఎంతో కొంత సంపాదనలో కొంత ఆలయానికి విరాళంగా అందజేయడం జరుగుతున్నదని గుర్తు చేశారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల తాకిడికి తాగునీటి సౌకర్యార్థం ఆర్వో ప్లాంట్ ఇస్తే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆలయ అధికారులు తెలియజేయడంతో తాను ముందుకు వచ్చి ఏర్పాటు చేయడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలియజేశారు. అనంతరం ఆలయ అధికారులు అమ్మవారిదర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బద్దెల సుకుమార్, కుమారుడు అభి, ఆలయ పూజారి శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## నడివీధి గంగమ్మ జాతరను జయప్రదం చేయండి

**చిత్తూరు మాజీ ఎమ్మెల్యే, గంగమ్మ ఆలయ వంశపారంపర్య ధర్మకర్త సికే బాబు పిలుపు**

**ఆలయ కమిటీచే అమ్మవారి నూతన ఆభరణాల ప్రదర్శన**

చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్: ఈనెల 21, 22వ తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహించే చిత్తూరు నడివీధి గంగమ్మ జాతరను జయప్రదం చేయాలని చిత్తూరు మాజీ ఎమ్మెల్యే, గంగమ్మ ఆలయ వంశపారంపర్య ధర్మకర్త సికె బాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఉదయం ఆయన తన కుమారుడు, ఆలయ కమిటీ ప్రతినిధి సీకే సాయికృష్ణారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, జాతర నిర్వాహకులతో కలిసి స్థానిక బ్రాహ్మణవీధిలోని గీతా మందిరంలో కలిసి విలేకరులతో అమ్మవారి అలంకరణ నిమిత్తం నూతనంగా రూపొందించిన ఆభరణాల్ని ఆలయ కమిటీ ప్రతినిధులు, జాతర నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. అమ్మవారి అలంకరణకు దాతలు బహుకరించిన ఫ్యాన్సీ ఆభరణాలు, పెద్ద హారంతో పాటు పూజ నిమిత్తం వెండిహారతి పళ్లెం, వెండి తట్టలను దాతలు ప్రదర్శించారు. అనంతరం గంగమ్మ జాతర గోడపత్రికల్ని ఆవిష్కరించారు.

ధర్మకర్తలు మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన ఉదయం తొలి పూజతో జాతర ప్రారం భమవుతుందన్నారు. బుధవారం సాయంత్రం నిమజ్జన వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. జాతర సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో భక్తుల దాహార్తి తీర్చేందుకు పలువురు దాతలు స్వచ్ఛందంగా మజ్జిగ, శీతల పానీయాల్ని వితరణ చేయనున్నట్లు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం పొన్నియమ్మన్ గుడి వద్ద సీకే బాబు ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదానం జరగనున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం ఓంశక్తి భక్తుల విన్యాసాలు ఉంటాయన్నారు. ప్రజలు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాల్ని స్వీకరించాలన్నారు. ధర్మకర్తలు హేమంత్, సీకే సాయికృష్టారెడ్డి, కమిటీ సభ్యులు వెంకటేష్, సీఆర్‌సీ రవి, గుణ పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన పద్మావతి పరిణయోత్సవాలు





**తిరుమల, మేజర్‌న్యూస్:** పద్మావతి శ్రీనివాసుల పరిణయ మహోత్సవాలు ఆదివారం తిరుమలలో ఘనంగా ముగిసింది. సాయంత్రం శ్రీవారి ఆలయం నుండి స్వామివారు గరుడవాహనంపై, దేవేరులు పల్లకీపై ఊరేగింపుగా బయల్దేరి నారాయణగిరి ఉద్యానవనంలోని పద్మావతీ పరిణయోత్సవ మండపానికి వేంచేపు చేశారు. ముందు రెండురోజుల మాదిరే ఎదుర్కోలు, పూల చెండ్లాట, నూతన వస్త్ర సమర్పణ తదితర కల్యాణ వేడుకలు ఘనంగా ముగిసిన తరువాత కొలువు జరిగింది. వెంటనే ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణవేదాలను పారాయణం చేశారు. కళాకారులు మంగళకరంగా సంగీత, మేళ, తాళవాయిద్యాలను ప్రదర్శించారు. ఇందులో భైరవి, నళినకాంతి, శంకరాభరణం, హిందూస్థాని, ఖరహరప్రియ, నీలాంబరి రాగాలను సుమధురంగా పలికించారు. తర్వాత బెంగళూరుకు చెందిన రఘురామకృష్ణ బృందం వేంకటాచల నిలయం, తందనానా ఆహి వంటి అన్నమాచార్య సంకీర్తనలు, దాస పదాలైన, భాగ్యద లక్ష్మీ బారమ్మ, దాసన మాడికో ఎన్నస్వామీ.. వంటి కీర్తనలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. అనంతరం స్వామి దేవేరులతో కలిసి ఊరేగుతూ ఆలయ ప్రవేశం చేశారు. దీంతో మూడురోజుల పద్మావతీ పరిణయోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యకమంలో టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.











## ఓట్ల లెక్కింపు పూర్తి చేయడమే పోలీసుల కర్తవ్యం

**ప్రజలు, పాత్రికేయులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతతో పోలీస్ శాఖకు సకరించాలి**

**జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఇటీవల జరుగుతున్న పరిణామాలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓట్లు లెక్కింపు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయడమే జిల్లా పోలీసుల ప్రధాన కర్తవ్యం అని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం నూతన ఎస్పీగా హర్షవర్ధన్ రాజు బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా పోలీస్ కార్యాలయంకు చేరుకున్న నూతన ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు జిల్లా అదనపు ఎస్పీలు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన హర్షవర్ధన్ రాజు మీడియాతో మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందని, అయితే ప్రస్తుత పరిణామాల నడుమ బాధ్యతలు తీసుకోవడం సవాలుతో కూడుకున్న విషయం అయినప్పటికీ ప్రణాళిక బద్ధంగా వాటన్నింటినీ అధిగమించి పనిచేస్తానన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జూన్ 4వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా జరిపించడమే ప్రస్తుతం తమ ముందున్న ప్రధాన కర్తవ్యమని, దానికి సంబంధించి పోలీస్ శాఖ ప్రణాళికను రూపొందించి తగిన బందోబస్తు ఏర్పాటు చేసుకొని సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. ఈ మధ్య జరిగిన సంఘటనల నుండి గుణపాఠాలు నేర్చుకుని,



అప్రమత్తంగా ఉంటూ మా ఉత్తమమైన పనితీరుతో ప్రజల విశ్వాసాన్ని చూరగొనుటకు సంసిద్ధులై ఉంటామని తెలియజేశారు. అలాగే పాత్రికేయ మిత్రుల సహాయ సహకారాలు ఎంతైనా అవసరం ఉందని, మీరు కూడా మీ బాధ్యతలను గుర్తించుకుని శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు నిత్యం సహకరించాలని కోరారు. పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించే విధంగా పనిచేస్తారని అలా పని చేసే విధంగా తాను ముందుండి నడిపిస్తానన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల పోలింగ్ ముగిసింది, లెక్కింపు మాత్రమే మిగిలింది. కావున ప్రజలు, రాజకీయ ప్రతినిధులు పార్టీలకు ప్రాంతాలకు సంబంధించి చట్టానికి వ్యతిరేకంగా పనిచేయడం వంటివి మానేయాల్సిన అవసరం చాలా ఉందన్నారు.

ఇప్పటికే ప్రజలు ఇచ్చిన తీర్పు ఈవీఎంలలో నిష్పక్షపాతం చేశారన్నారు. జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువబడునున్నాయి. కాబట్టి మనమందరం కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఆధ్యాత్మికత అంటే ముందుగా గుర్తొచ్చేది తిరుపతేనని, అటువంటి తిరుపతిలో శ్రీవారికి సంబంధించిన పవిత్ర పుణ్యక్షేత్రమైన ప్రదేశంలో ఇలాంటి ఘటనలు జరగడం చాలా దురదృష్టకరమన్నారు. ఇలాంటి ఘటనలు మున్ముందు జరగకుండా చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు జిల్లా పోలీసుల విధినిర్వహణలో ఎన్ని ఒత్తిడిలు ఎదురైనా ప్రజలు, మీడియా వారు, ప్రజాప్రతినిధులను సమన్వయ పరుచుకుంటూ మా పనితీరును మెరుగుపరుచుకుంటూ, సమర్థవంతంగా మా వీధులను నిర్వర్తిస్తూ, శాంతిభద్రతలను కాపాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ దేవరాజ్ మనీష్‌పాటిల్, జిల్లా అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, కులశేఖర్ శాంతిభద్రతలు, రాజేంద్ర సెబ్, విమలకుమారి నేర విభాగం, శివరామిరెడ్డి తిరుమల, శ్రీనివాసరావు సాయుధ దళం, జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది జిల్లా ఎస్పీ ఘనంగా స్వాగతం పలికారు.

## బోయకొండలో భక్తుల రద్దీ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మను దర్శించుకోవడానికి ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఉదయం 6 గంటలకు బారులు తీరారు వర్షం సైతం లెక్కచేయకుండా అమ్మవారిని దర్శించుకోవడానికి మొక్కులు తీర్చుకోవడానికి ముడుపులతో క్యూలైన్లను మహిళలు అధిక సంఖ్యలో వచ్చారు. ఆదివారంసెలవు రోజు అయినందువల్ల స్కూల్ విద్యార్థులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేక అలంకరణగావించారు. భక్తులకు ఏ ఇబ్బంది కలగకుండా ఆలయ ఈవో చంద్రమౌళి తాగునీరు తీర్థప్రసాదాలు అందరికీ అందేలా సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. అర్చకులు గంగిరెడ్డి, కృష్ణప్ప సుధాకర్, రాము, రాజన్న, ప్రసాద్, చిన్న గంగిరెడ్డి, ఆలయ సిబ్బంది రామనాథం, కృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, సూరి, వీరు కుమార్, తాతయ్య పాల్గొన్నారు ఆలయ కార్యాలయం 90శాతం పూర్తయిందని ఆలయ చైర్మన్ నాగరాజు రెడ్డి తెలిపారు.



## కలెక్టర్‌ను కలిసిన నూతన ఎస్పీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వి.హర్షవర్ధన్ రాజు ఆదివారం జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌ను డాక్టర్ క్యాంపు కార్యాలయంలో పుష్పగుచ్చం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జరిగిన సంఘటనలపై సుదీర్ఘంగా చర్చించారు. నాలుగున చేపట్టే కౌంటింగ్ ప్రక్రియ విషయాలను గురించి ప్రస్తావించారు.

## సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమాలకు శ్రీకారం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్లో ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తదనంతరం పుల్లయ్య మాట్లాడుతూ సుందరయ్య జీవితం నేటితరం కమ్యూనిస్టులకు ఆదర్శప్రాయమన్నారు. దక్షిణాదిన తొలితరం కమ్యూనిస్టు యోధుడిగా పేదల పక్షాల ఆయన చేసిన పోరాటాలు అనిర్వచణీయమని కొనియాడారు. సుందరయ్య పోరాట ప్రతిమను ఆదర్శంగా తీసుకొని నేటితరం కమ్యూనిస్టులు స్వార్థ రాజకీయాలపై ఉద్యమ జెండా ఎగరేసేందుకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పట్టణ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, రెడ్డిపల్లి సురేష్, బాలకృష్ణ, గెడి వేణు, అన్వర్ బాషా, కుమార్, వెంకటేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తనకాయలకు రిజిస్ట్రేషన్ చేసుకోండి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** 2024 ఖరీఫ్ సీజన్‌కు గాను 1980 క్వింటాళ్ళ వేరుశెనగ విత్తనకాయలు 40శాతం ప్రభుత్వ సబ్సిడీతో రైతులకు పంపిణి చేయడం జరుగుతుందని పెద్దపంజాణి మండల వ్యవసాయ అధికారి రఖీబా తెలిపారు. మండలంలో మే నెల 20 వ తేదీ నుండి అన్ని రైతు భరోసా కేంద్రాలలో వేరుశెనగ విత్తన కాయలకు రైతుల నుండి రిజిస్ట్రేషన్ చేసుకొని నగదు కట్టించుకుని పర్మిట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. 30 కేజీల వేరుశెనగ బస్తాకు గాను రూ.1710లు రైతులు చెల్లించవలసి ఉంటుందన్నారు. వేరుశెనగ విత్తనాల రిజిస్ట్రేషన్ చేసుకోడానికి భూమి కలిగిన రైతులు ఆధార్ కార్డు, భూమి యొక్క వన్ బి జిరాక్స్ కాపీ, మొబైల్ ఫోన్ నెంబర్ తో సహా సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. పెద్దపంజాణి మండలంలోని పెద్దకాపల్లి రైతు భరోసా కేంద్రంలో మాత్రం మే నెల 25వ తేదీ నుండి వేరుశనగ విత్తనాల కొరకు రైతుల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరుగుతుందన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని నగదు చెల్లించి పర్మిట్లు పొందిన రైతులకు మే నెల 23వ తేదీ నుండి వేరుశనగ విత్తనాల పంపిణీ ప్రారంభించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రనాథ్ రెడ్డి



**తిరుమల, మేజర్‌న్యూస్:** ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారి విరామ సమయంలో స్వామివారిని దర్శించుకున్న వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రనాథ్ రెడ్డి. 175/175 సీట్లలో గెలిచి మళ్ళీ వైసీపీ అధికారం చేపడుతుంది.సైలెంట్ ఓటు ప్రభావం దెబ్బ టీడీపీకి పడుతుంది. ఏపీలో కాంగ్రెస్ పార్టీకి విలువ లేదు. అవినాష్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు.

## అలరించిన అన్నమయ్య కీర్తనలు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** హిందూధర్మప్రచార పరిషత్ నెలవారీ సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం అన్నమాచార్య కళామందిరంలో పి. రాగసుధ ఆలపించిన అన్నమయ్య కీర్తనలు ఆద్యంతం రసరమ్యంగా సాగి రసజ్ఞ శ్రోతలను ఎంతగానో ఆలరించింది. శ్రీమన్నారాయణ, ఇందరికీ అభయంబులిచ్చు చేయి, రామభద్రరఘువీర, అప్పని వరప్రసాది. కేవల కృష్ణావతార, పద్మావతీ రమణి (రాగమాలిక) వంటి కీర్తనలను చక్కగా వినిపించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కచేరీకి వయోలిన్పై పి. హేమకుమార్, తబలాపై వెంకటరమణ వాద్య సహకారం అందించారు. అనంతరం హిందూ ధర్మప్రచార పరిషత్ సిబ్బంది,పలువురు శ్రోతలు కళాకారులను అభినందించారు.



# వైభవంగా నడివీధి గంగమ్మ జాతర నిర్వహిస్తాం

**ఆలయ ధర్మకర్త భూపేష్ గోపీనాథ్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మహిమాన్విత సంతపేట నడివీధి గంగమ్మ జాతరను వైభవంగా నిర్వహించనున్నట్లు ధర్మకర్త భూపేష్ గోపీనాథ్ తెలిపారు. ఆదివారం ఆయన సంతపేటలోని తన నివాసంలో గంగమ్మ జాతర ఉత్సవ గోడపత్రికల్ని కమిటీ సభ్యులతో కలసి ఆవిష్కరించారు. భూపేష్ గోపీనాథ్ మాట్లాడుతూ ఈనెల 21న ఉదయం 3 గంటలకు అమ్మవారి శిరస్సు ఊరేగింపు, 7 గంటలకు తొలిపూజ, మధ్యాహ్నం 3 గంటలకు మహా కుంభ నైవేద్య సమర్పణ ఉంటుందన్నారు. 22 వ తేదీన ఉదయం పిల్లలతో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, మధ్యాహ్నం 3.30 గంటలకు పచ్చగెరిగ ఊరేగింపు, 4.30 గంటలకు అమ్మవారి నిమజ్జన వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. నాట్యబృందాలు, కోలాట భజనలు, సంగీత విభావరి, చెక్క భజన, కీలు గుర్రాల నాట్య ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. పై ఉత్సవాలకు చిత్తూరు నగరంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కాగా సమావేశంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు అప్పోజీ, శ్రీనివాసన్, కిషోర్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** పలువురు ప్రముఖులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం వీఐపీ విరామ సమయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి సురేష్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ మోషన్ రాజు, విశాఖ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణ, వైకాపా ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్, కుప్పం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి భరత్, తమిళ్ యాక్టర్ చిన్ని జయంత్‌లు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి శ్రీవారి శేష వస్త్రంతో సత్కరించారు.









# 487లో హెచ్‌డీసీ భూములు కబ్జా!

**(మొదటి పేజీ తరువాయి)**

అనుచరులు ఆ భూములను అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. రూ.కోట్లలో డబ్బులు సంపాదించుకొని జల్సాగా లగ్జరీ లైఫ్ని అనుభవిస్తున్నారు. నిత్యం మేజర్ పంచాయతీలో ఇంత ఎత్తున పెద్ద స్థాయిలో భూములు కబ్జాకు గురవుతున్న అటు మండల స్థాయి ఉన్నతస్థాయి రెవెన్యూ అధికారులు మాత్రం కన్నెత్తి చూడడం లేదనీ. దీనిపై ప్రత్యక్షంగా పరోక్షంగా స్థానిక బాధిత పంచాయతీ ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక, బాధిత, పంచాయితీ పరిధిలోని ప్రజల తెలిపిన ఇచ్చిన సమాచారం మేరకు వివరాల్లోకి వెళితే... తిరుచానూరు పంచాయతీ పరిధిలోని ముళ్లపూడికి పాడిపేటకు కూత వేటు దూరంలో స్వర్ణ ముఖి నదికి ఆనుకొని తిరుచానూరు పూడి రోడ్డు ప్రధాన మార్గంలో ముళ్ళపూడి పెట్రోల్ బంక్ ఎదురుగా పాడిపేట లెక్క దాఖలాలో సర్వే నంబర్ 487లో దాదాపు 5 ఎకరాలకు పైగా హెచ్‌డిసి భూములు ఉన్నాయి. ఈ భూములపై తిరుచానూరు సర్పంచ్‌తో పాటు ఆయన అనుచరుడు ముళ్ళపూడి సూరి, తదితర అనుచరుల దేగ కన్ను పడింది. ఇప్పటికే పంచాయతీ పరిధిలో సర్పంచ్ అనుచరులు ప్రభుత్వ భూముల పై వారు పాగా వేశారు. కోట్ల రూపాయలు సంపాదించుకొని జేబులు నింపుకొని లగ్జరీ లైఫ్ ను అనుభవిస్తున్నారంటే ఎవరు ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. అంతటితో ఆగకుండా కూలీ నాలీ చేసుకుని బ్రతికే దినసరి కూలీలు, అంతే కాకుండా సంచార జాతుల కూలీలు అనేక మంది ఆ భూముల్లో చిన్నచిన్న గుడారాలు వేసుకుని జీవిస్తుండేవారు. ఏళ్ల తరబడి అక్కడే ఉండేవారు. అయితే దినసరికూలీలను సంచార జాతుల వారు నిర్మించుకున్న గుడారాలను రాత్రికి రాత్రి సర్పంచ్ అతని అనుచరుడు ముళ్ళపూడి సూరి గుండాలతో కలిసి దౌర్జన్యంగా వారి గుడారాలను కూల్చివేసి వారిని ఖాళీ చేయించారు. ఆ స్థలంలో సర్పంచ్ ముళ్ళపూడికి చెందిన సర్పంచ్ ప్రధాన అనుచరుడు ముళ్ళపూడి సూరి ఆ భూములను ప్లాట్లుగా మార్చాడు. ఆ ప్లాట్లును ఒక అంకణం రూ.60 వేల నుంచి రూ.70వేల వరకు అమ్ముకుని అందని కాడికి దోచుకుంటున్నారు.ఆ ప్లాట్‌లలో వచ్చిన డబ్బును నీకు కొంచెం నాకు కొంచెం తల పిడికెడు అన్న చందాన పంచుకుంటు న్నారు. రెవెన్యూ అధికారులు ఈ విషయం తెలిసిన వారికి కూడా ఏదో కొద్దిగా గొప్ప ముడుపులు చెల్లించివారిని కూడా లోబరుచుకున్నట్లు స్థానిక బాధిత పంచాయితీ ప్రజల నుంచి వినిపిస్తున్న ఆరోపణలు. అంతేకాకుండా అప్లాట్లలో చిన్న చిన్న రేకుల షెడ్లు వేసుకున్న వారికి విద్యుత్ అధికారులతో మాట్లాడి వారే కరెంట్ మీటర్ తో పాటు పంచాయతీ నుండి అన్ని సౌకర్యాలు సర్పంచ్ వారి అనుచరులు కల్పించడం విశేషం. దీనిపై రెవెన్యూ సంబం ధిత అధికారులు ఉన్నతఅధికారులు స్పందిం చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే ఇదివరకు ఈనెల 14వ తేదీన సూర్య నేటి దినపత్రికలో "తిరుచానూరు సర్పంచ్ అవినీతి ఆగడాలకు హద్దులు లేవా...! అనే కథనాన్ని ప్రచురించిన విషయం అందరికీ విధితమే. ఈ నేపథ్యంలో సర్పంచ్ అతని అనుచరులు చేస్తు న్న అవినీతి కబ్జాలపై వరుస కథనాలతో సర్పంచ్ అతను అనుచరుల గుండెల్లో రైళ్లు పరుగులు తీస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అంతే కాకుండా ఎలక్షన్ నేపథ్యంలో ఫలితాలు వెల్లడైన తర్వాత తిరుచానూరు పంచాయతీ పరిధిలోని భూముల కబ్జాలపై రెవెన్యూ ఉన్నతాధి కారులు ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు రెవెన్యూ కింద స్థాయి ఉద్యోగులు సిబ్బంది నుంచి వినిపిస్తున్న సమాచారం. అంతేకాకుండా వరుస కథనాలతో రేపటి సంచికలో మిగతా మరిన్ని వివరాలతో మరో సంచికలో సర్పంచ్ అతని అనుచరులు చేస్తున్న భూ కబ్జాలపై ప్రత్యేక కథనాలు.

# పోల్డ్ ఈవిఎం స్ట్రాంగ్ రూమ్‌లు ఆకస్మిక తనఖీ చేసిన కలెక్టర్ ఎస్పీ

**తిరుపతి, రెవెన్యూ మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత పోల్డ్ ఈవిఎం లను భద్ర పరచిన శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ లను జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు తో కలిసి ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించిన కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ అధికారులకు సూచిస్తూ మరింత అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని, కౌంటింగ్ ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఆదివారం సాయంత్రం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల చేరుకున్న కలెక్టర్ ఎస్పీ సెక్యూరిటీ వద్ద సంబంధిత సందర్శకుల రిజిష్టర్ నందు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఇరువురు ఏడు నియోజకవర్గాలకు చెందిన స్ట్రాంగ్ రూం వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యారికెడింగ్, సీసీ కెమెరాల పర్యవేక్షణ కంట్రోల్ రూంను పరిశీలించారు. అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. మీడియా సెంటర్ ఏర్పాటు తదితరాల పై సూచనలు చేశారు. ఎస్పీ పోలీస్ సిబ్బందికి సూచిస్తూ భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు ఎస్పీ వెంకట్రావు, కులశేఖర్, రాజేంద్ర, శ్రీనివాస రావు, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, చంద్రగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నిషాంత్ రెడ్డి, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ ప్రవీణ్ కుమార్, పోలీస్ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.





# గంగ జాతరకు పటిష్ట ఏర్పాట్లు

## - గంగమ్మ ఆలయానికి విచ్చేసే భక్తులకు సౌకర్యాలు సిద్ధం
## - కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** అత్యంత వేడుకగా జరుగుతున్న శ్రీతాతయ్య గుంట గంగమ్మ జాతర ఉత్సవాలకు భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్ట చర్యలతో పాటు సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆలయంలో వివిధ విభాగాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీతాతయ్యగుంట గంగమ్మ జాతర ఉత్సవాలపై, మంగళవారం జరగనున్న విశ్వరూప దర్శనం జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించినట్లు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకున్నామని, క్యూలైన్ల నిర్వహణ పక్కాగా వుండాలన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలు, చుట్టుపక్కల పారిశుధ్యం మెరుగు కోసం చర్యలు చేపట్టామని, బ్లీచింగ్ చల్లిస్తున్నామని, ఆలయం లోపల అత్యవసర మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని, అంబులెన్స్ కూడా అందుబాటులో వుంచడం జరుగుతున్నదని తెలిపారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు తాగు నీరు ఏర్పాట్లు చేయిస్తున్నామని, లైటింగ్ కు ఎలాంటి అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకుంట్టున్నామని వివరించారు. రహదారులపై భక్తులకు ఇబ్బంది కల్గించే ఆక్రమణలను తొలగించామని, మంగళవారం జరిగే జాతరకు ప్రజలందరూ సహకరించాలన్నారు. అనంతరం కమిషనర్ వారి కుటుంబసభ్యులతో కలిసి గంగమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సమావేశంలో గంగమ్మ ఆలయ ఈఓ మమత, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, ఈస్ట్ పోలీస్ స్టేషన్ సి.ఐ మహేశ్వర్ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివసరావు, డిఈ సంజయ్ కుమార్, శానిటరి సూపర్ వైజర్లు చెంచెయ్య, సుమతి, ఎలక్ట్రికల్ ఏఈ నరేంద్ర పాల్గొన్నారు.



# కల్పవృక్ష వాహనంపై ద్ర్శనమిచ్చిన గోవిందరాజస్వామి

**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన ఆదివారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారు కల్పవృక్ష వాహనంపై భక్తులను కటాక్షించారు. ఉదయం 7 నుండి 9 గంటల వరకు వాహనసేవ వైభవంగా జరిగింది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాల కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.ప్రకృతికి శోభను సమకూర్చేది చెట్టు. అనేక విధాలైన వృక్షాలు సృష్టిలో ఉన్నాయి. అందులో మేటి కల్పవృక్షం. ఇతర వృక్షాలు తమకు కాచిన ఫలాలను మాత్రమే ప్రసాదిస్తాయి. అలాకాక కల్పవృక్షం వాంఛిత ఫలాలనన్నింటినీ ప్రసాదిస్తుంది. సముద్రమథనంలో సంకల్ప వృక్షంగా ఆవిర్భవించిన దేవతావృక్షం కల్పవృక్షం. భక్తుల కోరికలు తీర్చే స్వామివారు ఈ కల్పవృక్షాన్ని అధిరోహించి భక్తులను అనుగ్రహిస్తాడు.అనంతరం ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనాలతో అభిషేకం చేశారు. సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు ఊంజలసేవ వైభవంగా జరిగింది. రాత్రి 7 నుండి 9 గంటల వరకు సర్వభూపాల వాహనంపై స్వామివారు భక్తులను కటాక్షించారు. నేడు జరగనున్న గరుడసేవలో శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి 7 నుండి 10 గంటల వరకు గరుడసేవ వైభవంగా జరుగనుంది. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, ఆగమ సలహాదారులు సీతారామాచార్యులు, మోహన రంగాచార్యులు, ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, సూపరింటెండెంట్ నారాయణ, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.





# హింసాత్మక ఘటనలపై సిట్ దర్యాప్తు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత తిరుపతిలో అధికారులు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ వద్ద 14వ తేదీ చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై జరిగిన హత్యాయత్నం ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ అధికారి డీఎస్పీ రవిమనోహర్ ఆచారి, సిఐ మురళీధర్ ఆదివారం విచారణ చేపట్టారు. మొదటగా ఎస్వీయూ పోలీస్ స్టేషన్ కు వెళ్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ను విచారించారు. దాడి ఘటనపై నమోదు చేసిన కేసులు, నమోదు చేసిన సెక్షన్లు, ముద్దాయిల చేర్పు ఇలా పలు కోణాల్లో సీట్ విచారణ కొనసాగింది. అనంతరం రామిరెడ్డి పల్లెకు వెళ్లి అక్కడ పోలింగ్ రోజున జరిగిన కార్ల దాడి అంశంపై కూడా స్థానిక ప్రజలను చిట్ట అధికారులు విచారించారు. ఈ ఘటనలపై నమోదు చేసిన కేసులను, గుర్తించిన ముద్దాయిల వివరాలను నమోదు చేసుకున్నామని, పూర్తి సమాచారాన్ని ఎన్నికల కమిషన్ కు నివేదిక రూపంలో అందిస్తామని మీడియాకు తెలిపారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## సర్వభూపాల వాహనంపై

# పాండురంగ స్వామి అలంకరణలో గోవిందుడు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్ :** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన ఆదివారం రాత్రి స్వామి వారు పాండురంగ స్వామి అలంకారంలో సర్వభూపాల వాహనంపై భక్తులను కటాక్షించారు. రాత్రి 7 గంటలకు వాహన సేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. సర్వభూపాల వాహనం – యశోప్రాప్తి. సర్వభూపాల అంటే రాజులందరు అని అర్థం. వీరిలో దిక్పాలకులు కూడా చేరతారు. వీరందరూ స్వామివారిని తమ భుజస్కంధాలపై, హృదయంలో ఉంచుకుని సేవిస్తారు. తద్వారా వారి పాలనలో ప్రజలు ధన్యులవుతారు అనే సందేశాన్ని ఈ వాహనసేవ నుంచి గ్రహించవచ్చు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, ఎఫ్ ఏ అండ్ సిఏఓ బాలాజీ, ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఆగమ సలహాదారులు సీతారామాచార్యులు, మోహన రంగాచార్యులు, సూపరింటెండెంట్ మోహనరావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయులు పాల్గొన్నారు.









## ఘనంగా సోమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండలం చలమంగళం గ్రామంలో వెలసిన శ్రీసోమేశ్వర స్వామి ఆలయంలో శనివారం నుండి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. ఇందులో భాగంగా మహాగణపతి పూజ, నవగ్రహపూజ, యాగశాలప్రవేశం, స్వస్తివాచన, రక్షబంధనం, నాంధి, కలశస్థాపన చేసి సాయంత్రం వేళజరిపిన గ్రామోత్సవంలో శివ పార్వతుల ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. హోమ కార్యక్రమాలను అర్చకుల ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు స్వామి వారి మ్రొక్కులను తీర్చుకున్నారు.

## వేరుశనగ విత్తనాల కోసం రిజిస్ట్రేషన్లు ప్రారంభం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:**



మండలంలోని రైతు భరోసా కేంద్రాలలో ప్రభుత్వం అందించే సబ్సిడీ వేరుశనగ విత్తనాల కాయల కోసం రైతులు రిజిస్ట్రేషన్లు ప్రక్రియ ఈనెల 23వ తేదీ గురువారం నుండి ప్రారంభిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కళ్యాణ్ బాబు తెలిపారు. మండలానికి 1300 కింటాన్లు, రకం విత్తన కాయలు ప్రభుత్వం అందజేస్తుందని, 30 కేజీల వేరుశనగ విత్తన కాయల బస్తా పూర్తి ధర 2,0850 ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ ద్వారా1,140 పోగా ఒక బస్తా 30 కేజీలు వేరుశనగ కాయలు1,710 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

కావున అర్హులైన రైతులు ఆయా గ్రామాల పరిధిలోని భరోసా కేంద్రాలలో విత్తనం అవసరమైన రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా రైతులు వేరుశనగ కాయల విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో తప్పనిసరిగా పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఆన్లైన్ వన్ బి ఫాం, సెల్ ఫోన్లు తప్పనిసరిగా తీసుకురావాలని ఆయన తెలిపారు.

# చికెన్ ... మటన్... ధరలకు రెక్కలు...

### సామాన్యుడికి అందుబాటులో లేని చికెన్ మటన్ ధరలు..

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** చికెన్.. మటన్ .. ధరాలకు రెక్కలు రావడంతో ధరలు కొండెక్కాయి. మండల కేంద్రమైన పెనుమూరులో మటన్ ధర మార్కెట్లో 700 నుండి 780 రూపాయల పైగా ఉంది. అదే విధంగా చికెన్ కిలో 200 ధర నుండి నేడు ఎన్నికలు ముగియడంతో చికెన్ ధర 260 రూపాయలు పలుకుతూ ఉంది. దీంతో సామాన్యుడు కొనలేని తినలేని విధంగా ధరలు ఉండడంతో ఈ మధ్యతరగతి ప్రజలు నానా యాతన పడుతున్నారు. దీంతో మాంసం ప్రియులకు ధరలు పెరగడంతో ఏమాత్రం రుచించడం లేదు. ముక్క లేనిదే ముద్ద దిగని వారి పరిస్థితి ఇంకా చెప్పాల్సిన అవసరం లేదు..పెనుమూరులో మండుతున్న ఎండలతోపాటు చికెన్, మటన్ ధరలు కూడా మండుతున్నాయి. కిలో మటన్ ధర 750 రూపాయలకు పైగా ఉంది. సామాన్యుడికి అందుబాటులో లేని విధంగా చికెన్ మటన్ ధరలు మండిపోతున్నాయి. మేజర్ పంచాయతీ అయినా పెనుమూరులో వారంలో రెండు రోజులు బుధవారం, ఆది వారాలలో జరిగే మాంసం విక్రయాలకు మండలం నుండి నలమూలాల నుంచి అధిక సంఖ్యలో మాంసం ప్రియులు తినేవారి సంఖ్య ఎక్కువే,



గత రెండు రోజుల్లో ఉన్న నేడు 260 రూపాయలకు ధరలు పెరగడంతో సామాన్యుడు కొనలేని తినలేని విధంగా నానా యాతనలు పడుతున్నారు. దీనికి తోడు మటన్ కొనాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మాంసం ప్రియులకు మటన్ ధర పెరగడంతో ఏమాత్రం రుచించడం లేదు, ముక్క లేనిదే ముద్ద దిగని వారి పరిస్థితి ఇంకా చెప్పనవసరం లేదు... గతంలో కంటే మటన్ వ్యాపారస్తులు సిండికేట్ల గా మారి ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటూ పోతున్నారని సామాన్యులు తీవ్రంగా విచారిస్తున్నారు. పెనుమూరులో మటన్ దుకాణ వ్యాపారస్తులు వారపు సంత పరిసర ప్రాంతాల్లోని రోడ్డుకి ఇరుపక్కల దుకాణాలు నిర్వహిస్తారు. అయితే వీరికి పంచాయతీ అధికారులు గానీ మండల అభివృద్ధి అధికారులు గానీ వ్యాపారం నిర్వహించేందుకు స్థలం ఏర్పాటు చేయడం లేదంటూ వ్యాపారస్తులు వాపోతున్నారు. దీంతో మటన్ వ్యాపారస్తులు రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు నిర్వహించి దుమ్ము... ధూళి... మధ్య పరిశుభ్రత లేకుండా మూగజీవాలనుకోసి మాంసాలను విక్రయిస్తున్నారు.

ఇదిలా ఉండగా ఇంతవరకు గ్రామపంచాయతీ అధికారులు గానీ, పోలీసు అధికారులు గాని, సంబంధిత శాఖ అధికారులు కానీ ధరలు పెంచడం, అపరిశుభ్రత ప్రదేశాల్లో మాంసం మాంసాన్ని విక్రయించడం ఎలాంటి చట్టరీత్యా చర్యలు తీసుకోకపోవడంతో అధికారులపై మండల ప్రజలు తీవ్రంగా విమర్శించు కుంటున్నారు. ఇప్పటికైనా పంచాయితీ అధికారులు పోలీసు అధికారులు మాంసంవిక్రయ దుకాణాలకు స్థలాలను ఏర్పాటు చేసి తగిన సౌకర్యాలను ఏర్పాటు చేసి పరిశుభ్రమైన మాంసాన్ని వికరించే విధంగా, సామాన్యునికి అందుబాటులో ఉండే ఉండే విధంగా ధరలను ఏర్పాటుచేసి చర్యలు తీసుకోవాల్సిన అవస రం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.